ప్రజాశక్తి

బుధవారం మే 8 2024 · 8 పేజీలు · శ్రీకాకుళం



ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

(...2లో)

చంద్రబాబు చేసిందేమిటి..?

- చెప్పకునేందుకు ఒక్క మంచి పనైనా చేశారా?
- ఉద్దానం సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదు
- పలాసలో కిడ్నీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశాం
- జిల్లాలో పోర్టు, ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నాం
- సిఎం జగన్మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాకుళం ప్రతినిధి, ఇచ్ఛాపురం, కవిటి

జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క మంచి పనైనా చేశారా అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఉద్దానం సమస్య దశాబ్దాలుగా ఉన్నా, చంద్రబాబు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కిడ్నీ సమస్యల పరిష్కారానికి పలాసలో రూ.80 కోట్లతో కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్దానంలో రక్షిత మంచినీటి కోసం రూ.780 కోట్లతో హిరమండలం నుంచి ఉపరితల జలాలను తీసుకొచ్చి అందిస్తున్నామని చెప్పారు. మూలపేటలో రూ.4,400 కోట్లతో పోర్టు పనులను శరవేగంగా చేస్తున్నామన్నారు. మత్స్యకారుల కోసం ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం, వజ్రపుకొత్తూరు మండలం (మిగతా...2లో)



విజయ, తిలక్‌ను పరిచయం చేస్తున్న జగన్

సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

వ్యయ పరిశీలకులు నవీన్‌కుమార్ సోనీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు నవీన్ కుమార్ సోనీ ఆదేశించారు. కంట్రోల్‌రూమ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలన్నారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూమ్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంసిసి నోడల్ అధికారులతో మాట్లాడుతూ వాట్సాప్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, షేర్‌చాట్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పలురకాల విషయాలపై పోస్టులు చేస్తుంటారని, అందులో ముఖ్యంగా ఎన్నికలకు సంబంధించిన అంశాలను గుర్తించాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు సోషల్ మీడియా ద్వారా వీడియోలు, ఫొటోలు, వాయిస్ రికార్డులు, మెసేజ్‌లు, పోస్టర్లు, పాంప్లెంట్ల ద్వారా ప్రచారం చేస్తుంటారని చెప్పారు. సోషల్‌మీడియా సెల్‌కు సంబంధించిన అధికారులు, సహాయ సిబ్బంది ప్రతిరోజూ పూర్తిస్థాయిలో ఆయా ప్లాట్‌ఫామ్స్‌ను పరిశీలించి, ఆ వివరాలను ఎఆర్‌ఒలకు పంపించి వ్యయ పుస్తకంలో నమోదు చేయాలని చెప్పారు. జిల్లాకు (మిగతా...2లో)



కేశవరాయపురంలో నేలమట్టమైన అరటి

ఈదురుగాలుల బీభత్సం

- అరటి, బొప్పాయి తోటలు నేలమట్టం
- నష్టపోయిన ఉద్యాన రైతులు

ప్రజాశక్తి - లావేరు

ద్రోణి ప్రభావంతో మంగళవారం ఉదయం ఈదురుగాలులతో కూడిన వర్షం ఉద్యాన రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. ఒక్కసారిగా భారీగా వీచిన గాలులకు అరటి, బొప్పాయి తోటలు నేలమట్టమయ్యాయి. మండలంలోని కేశవరాయపురం, లావేటిపాలెం, జిజి వలస, లావేరు, సంతవలసలో ఈదురుగాలుల ధాటికి గెలలతో ఉన్న అరటి చెట్లు పూర్తిగా విరిగిపోయాయి. ఒక్క (మిగతా...2లో)



ప్రజల భూములు కాజేసే కుట్ర

పంచాయతీరాజ్ ఛాంబరు రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రజల భూములు కబ్జా చేసేందుకే జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తీసుకొచ్చిందని పంచాయతీరాజ్ ఛాంబరు రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ విమర్శించారు. భూ యజమానులు, రైతులకు నష్టదాయకమైన ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రాజును కలిసి (మిగతా...2లో)

'ల్యాండ్ టైట్లింగ్'పై దుష్ప్రచారం

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం



ప్రజాశక్తి - పొందూరు

ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై టిడిపి కూటమి నాయకులు అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆమదాలవలస వైసిపి అభ్యర్థి, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ధ్వజమెత్తారు. పొందూరు మండలం ధర్మపురంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టంపై గెజిట్ తీసుకురాగా, రాష్ట్రంలో అప్పటి టిడిపి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. నాడు శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ చట్టం తేవాల్సిన అవసరముందన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ చట్టంలో ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసుకుని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ చట్టంతో ఎక్కడ భూములు లాక్కొంటున్నామో చెప్పాలని డిమాండ్ (మిగతా...2లో)



మన ఓటు... మన హక్కు

మనల్ని పాలించే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఆమదాలవలస మండలంలోని గాజులకొల్లివలస వద్ద ఉన్న సంగమేశ్వర స్వామి కొండ దిగువన సైకత శిల్పి గేదెల హరికృష్ణ వేసిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటోంది. ఈనెల 13వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అది మనందరి బాధ్యత అని తెలిపే సైకత శిల్పాన్ని చెక్కారు.

- ప్రజాశక్తి, ఆమదాలవలస

కూటమి ఆరోపణలకు ఇసి వత్తాసు

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్‌డిఎ కూటమి చేస్తున్న అసత్య ఆరోపణలకు ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతోందని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కూటమి ఏ ఫిర్యాదు చేసినా వెంటనే స్పందిస్తోందని తెలిపారు. టిడిపి అధినే చంద్రబాబు నాయుడు వ్యక్తిగత దూషణలు, నిందారోపణలు చేస్తున్నా ఎన్నికల సంఘం స్పందించడం లేదని పేర్కొన్నారు. చంద్రబాబు భాషపై ఇసి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యార్థులకు అందాల్సిన విద్యా దీవెన, మహిళలకు అందాల్సిన చేయూత వంటి పథకాలను అడ్డుకుని, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు పడకుండా చేస్తున్నారని ఆరోపించారు. కొనసాగుతున్న ఆ పథకాలకు, ఎన్నికలకు ఏం సంబంధమని... వాటిని ఆపడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తెలంగాణలో రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా నిధులు జమ చేసేందుకు అనుమతిచ్చిన ఎన్నికల సంఘం, రాష్ట్రంలో అడ్డుపడడం సరికాదన్నారు. లబ్ధిదారులకు జరగాల్సిన మేలును చంద్రబాబు అడ్డుకుంటున్నారని, ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు. 2019లో పసుపు-కుంకుమ కింద ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత పంపిణీ చేశారని, అప్పుడు తాము అడ్డుపెట్టలేదని తెలిపారు. కూటమి నాయకుల నీచమైన ఆలోచనలు ఏ విధంగా ఉన్నాయో, వారి కర్కశ, మానవత్వం లేని ఆలోచనలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలైన మరుక్షణమే బ్యాంకుల్లో ఉన్న డబ్బును విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న కూటమికి ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఎన్నికల నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు పూర్తి చేసి, ఈనెల 13న ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, ఇఆర్ఒ, ఎఇఆర్ఒ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందితో పలు అంశాలపై సమీక్షించారు. ఎన్నికలకు సంబంధించి ఆయా నోడల్ అధికారుల బృందాలు సమన్వయంతో అప్రమత్తంగా ఉంటూ పనిచేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే, వెంటనే వాటిని పూర్తి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో బిఎల్ఒ ద్వారా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలన్నారు. ఏ ఒక్క కేంద్రంలోనూ ఇబ్బంది తలెత్తరాదని, వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని నిరంతరం పరిశీలిస్తామని చెప్పారు.

ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

ఎన్నికల కోసం జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం కలసికట్టుగా పనిచేయడం గొప్ప అవకాశమన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రం, పోలింగ్ కేంద్రాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని అదేశించారు. 13వ తేదీన ఎన్నికల నిర్వహణకు 12వ తేదీన ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో ఏర్పాట్లను అంశాల వారీగా సమీక్షించారు. జిల్లాలో పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సంబంధించి ఏర్పాట్లపై సమీక్షిస్తూ హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాట్లు, పిఎ సిస్టమ్, తాగునీరు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు, బారికేడ్ల ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని దశల్లో చర్యలు తీసుకోవాలన్నారు.

పోలింగ్ పూర్తయిన తర్వాత డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకుని సంబంధిత చట్టబద్ధమైన, ఇతర పత్రాల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇవిఎంలు, చట్టబద్ధమైన పత్రాలు అందజేసి తిరిగి వెళ్లే సిబ్బందికి బస్సు సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించుకోవాలన్నారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కింగ్ ప్లాన్లు ప్రణాళికాబద్ధంగా ఉండాలని తెలిపారు. ఆయా కౌంటర్లకు సంబంధించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసే కౌంటర్లకు అనుగుణంగా టేబుల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఇవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్ భద్రతా ఏర్పాట్లు, సీళ్ల తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించుకోవడంతో పాటు పోలింగ్ రోజున ఉదయం నిర్వహించే మాక్ పోల్‌ను పటిష్టంగా నిర్వహించాలని చెప్పారు. అనంతరం బటన్ క్లియర్ చేసి పోలింగ్ ప్రారంభించాలని స్పష్టం చేశారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద వైద్య శిబిరం, అగ్నిమాపక వాహనం తదితర ఏర్పాట్లను చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఒలతో కూడిన ఓటరు హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఒ ఎం.గణపతిరావు, ఆర్ఒలు నూరుల్ కమర్, భరత్ నాయక్, సిహెచ్.రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహన్, సుదర్శన్ దొర, అప్పారావు, జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ రాణి మోహన్, సిపిఒ ప్రసన్నలక్ష్మి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు చేసిందేమిటి..?

మంచినీళ్లపేటలో ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడుగులు వేశామని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు జాతీయ రహదారిని ఆరు లైన్లుగా మారుస్తున్నామని చెప్పారు. విశాఖలో అదానీ డేటాబేస్ సెంటర్, ఇన్ఫోసిస్ సెంటర్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని గిరిజన ప్రాంతాల్లో నాలుగు మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సాలూరులో గిరిజన ఇంజినీరింగ్ కళాశాల, కురుపాంలో ఐటిడిఎ నిర్మిస్తున్నామని వివరించారు. పరిపాలనా వికేంద్రీకరణ కోసం ఉత్తరాంధ్రను ఆరు జిల్లాలుగా చేసి, పాలనను ప్రజలకు మరింత చేరువ చేశామని చెప్పారు.

శ్రీకాకుళం నుంచే అడుగులు పడాలి

ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసి ఒక విశ్వసనీయతను తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 59 నెలల కాలంలో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చామన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చామని, ఆరో తరగతి నుంచే డిజిటల్ బోధన చేయిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చామన్నారు. విద్యారంగంలో తాము చేసిన అభివృద్ధి బాబు హయాంలో జరిగిందా అని ప్రశ్నించారు. మహిళలకు 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చామని, అందులో 22 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్దకే పౌర సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతన్నలకు అండగా నిలిచామని చెప్పారు. రైతులకు పెట్టుబడి సాయం, సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 14 ఏళ్లు సిఎం, 40 ఏళ్ల అనుభవమని చెప్పుకునే చంద్రబాబు, పేదల కోసం ఒక్క పథకమైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మీ ఓటుతో ఢిల్లీ పీఠం కదలాలని, ఆ అడుగులు శ్రీకాకుళం జిల్లా నుంచే పడాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయను గెలిపించాలని కోరారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా...

ఒక్క అవకాశం ఇస్తే ఇచ్ఛాపురం

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అశోక్ నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకున్నానన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని చెప్పారు.

ప్రయాణికుల అవస్థలు

మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద రోడ్డుపై సభ నిర్వహించడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. ముఖ్యంగా రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గం మూసివేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. పరిసర ప్రాంతాల నుంచి రైల్వేస్టేషన్‌కు వచ్చే వారు సరైన మార్గం తెలియక తిప్పలు పడ్డారు. సభలో వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి, డిప్యూటీ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నాయకులు చింతాడ రవికుమార్, నరేష్‌కుమార్ అగర్వాల్, పిరియా సాయిరాజ్, నర్తు నరేంద్ర, పిలక రాజ్యలక్ష్మి, నిమ్మాన దాసు, కడియాల ప్రకాష్, ఉలాల భారతి దివ్య తదితరులు పాల్గొన్నారు.

'ల్యాండ్ టైట్లింగ్'పై దుష్ప్రచారం

చేశారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, లోకేష్ ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదన్నారు. ముందు ఈ చట్టంపై సరిగ్గా అవగాహన తెచ్చుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. ఓటమి భయంతోనే ఇలా మాట్లాడుతున్నారని తెలిపారు.

ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మరు

మజ్జిలిపేటలో టిడిపి ప్రచారంలో కత్తితో దాడి చేశారంటూ ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు విశ్వసించరని చెప్పారు. 2014లో ఇలాగే నందివాడలో దాడి చేశారని చెప్పి టిడిపి అభ్యర్థి రవికుమార్ చేయి విరిగిందంటూ కట్టు కట్టి డ్రామాలు ఆడారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు ఓటమి భయంలో కత్తితో దాడి అంటూ కొత్త డ్రామాలకు తెర తీస్తున్నారని దుయ్యబట్టారు. ఏ డ్రామాలు, ఎన్ని బుర్రకథలు వేసినా అవన్నీ అయిపోయినవేనని, ఇంకా ఏం చేస్తావో చెప్పాలని రవికుమార్‌ను ప్రశ్నించారు. సమావేశంలో వైసిపి నాయకులు మొదలవలస పాపారావు, గాడు నాగరాజు, పప్పల అన్నాజీ, వాసు, రమణ, రామకృష్ణ, ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.



లావేరు : సీతంవలస వద్ద రోడ్డుపై పడిన చెట్లు

ఈదురుగాలుల బీభత్సం

కేశవరాయపురంలోనే సుమారు 25 ఎకరాల్లో లేత అరటి గెలలతో ఉన్న చెట్లు నేలమట్టమయ్యాయి. బొప్పాయి పంటదీ అదే పరిస్థితి. పిందెలతో ఉన్న బొప్పాయి చెట్లు ఈదురుగాలులకు విరిగిపోయాయి. రూ.లక్షలు పెట్టుబడులు పెట్టిన రైతులు, పంట చేతికొస్తున్న సమయంలో నేలమట్టం కావడంతో లబోదిబోమంటున్నారు. మరోవైపు కళ్లాల్లో ఆరబెట్టుకున్న మొక్కజొన్న పంట వర్షానికి తడిచిపోయింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఈదురుగాలులతో రణస్థలం నుంచి రాజాం వెళ్లే రహదారికి అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ తీగలపై కొన్ని చెట్లు పడడంతో తెగిపోయాయి. విద్యుత్‌శాఖ సిబ్బంది చెట్లను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ప్రజల భూములు కాజేసే కుట్ర

మంగళవారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ భూ రక్ష చట్టం పేరుతో భూ భక్షణకు సిద్ధపడ్డారని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ఆ చట్టం కేంద్రం చేసిందేనని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా అమలు కాని ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై జగన్ ఎందుకు శ్రద్ధ చూపారో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ప్రజల నుంచి ఈ చట్టంపై వ్యతిరేకత రావడంతో ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ నాటకానికి తెర తీశారన్నారు. తక్షణమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, మాజీ ఎంపిపి గొండు జగన్నాథరావు, శ్రీకాకుళం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూకళ్ల శ్రీనివాసరావు, టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి సింతు సుధాకర్, శీర రమణయ్య, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

సంబంధించిన అభ్యర్థులు, వ్యక్తులు, లింగ, కుల, మత, వర్గ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నా, వ్యక్తిగత దూషణలు, తప్పుడు వార్తలు ప్రచారం చేయడం వంటివి ఉన్నా వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నోడల్ అధికారికి పంపాలని సూచించారు. సోషల్ మీడియా సెల్ యాక్టివేట్‌గా ఉండాలని, సంబంధిత అంశాలను గుర్తించడం, కమ్యూనికేషన్, డాక్యుమెంటేషన్, రిపోర్టింగ్ సరైన పద్ధతిలో చేయాలన్నారు. ఫేక్, పెయిడ్ న్యూస్‌లపై ఎంసిఎంసి కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నోడల్ అధికారులు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, సిపిఒ ప్రసన్నలక్ష్మి, డిఐపిఆర్ఒ చెన్నకేశవరావు, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, గృహ నిర్మాణ సంస్థ మేనేజర్ గణపతిరావు, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా ఖజానా అధికారి మోహనరావు తదితరులు వారి పరిధిలో నిర్వహిస్తున్న అంశాలపై వ్యయ పరిశీలకులు నవీన్ కుమార్ సోనీకి వివరించారు.



కంట్రోల్‌రూమ్‌ను పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకులు నవీన్‌కుమార్ సోనీ

టిడిపితోనే నగరాభివృద్ధి



ఎన్నికల ప్రచారం చేస్తున్న శ్రీశ్రావ్య, హరిత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎన్‌డిఎ హయంలో చంద్రబాబు సారథ్యంలో నగరాభివృద్ధి జరుగుతుందని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు సతీమణి శ్రీ శ్రావ్య, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ మరదలు డాక్టర్ హరితలు పేర్కొన్నారు. నగరంలోని కృష్ణాపార్క్ పరిసర ప్రాంతాల్లో కెల్ల కొండలరావు, కెల్ల కిషోర్ కుమార్ (చిన్ని), తాళ్లూరి నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మహిళా మండల వీధి, తురాయి చెట్టు వీధి, కెల్ల వీధి, సున్నపు వీధి, తెలకల వీధి, పుణ్యపువీధి, కానుకుర్తి వీధిలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. బాబు సూపర్ సిక్స్ పథకాలు, ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో మున్సిపాలిటీకి కార్పొరేషన్ స్థాయిని కల్పించిన తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగరం ఆ స్థాయిలో అభివృద్ధి చెందలేదన్నారు. తిరిగి చంద్రబాబు సిఎం అయితేనే నగరం అభివృద్ధి చెందుతుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగు పరచుకోవచ్చని చెప్పారు. రానున్న ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడును ఎంపీగా, గొండు శంకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, వివిధ డివిజన్‌ల ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు చేయాలి



బూర్జ : వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు, రైతులు

ప్రజాశక్తి- బూర్జ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన భూ యజమాన్యహక్కు చట్టం 2022 లోని పలు ప్రతిపాదనలు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, దానిని రద్దు చేయాలని మంగళవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వి.సీతారాం బాబు నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకి వెలుగులోకి వస్తున్న పలు అంశాలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి రైతులకు ఆందోళనకు గురిచేస్తున్న ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, గోవిందరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టును తక్షణమే రద్దు చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సూరాడ మోహనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ ఎం.సురేష్‌ను కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూహక్కు చట్టం ప్రజల ఆస్తులు రక్షణకు వ్యతిరేకంగా ఉందని, అందుకు వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పోతనపల్లి సాంబమూర్తి, మండల ఉపాధ్యక్షులు అరసవెల్లి ఉమామహేశ్వరరావు, శాంతమూర్తి, రెయ్య నాగార్జున, సింహాచలం పాల్గొన్నారు.

కొత్తూరు : ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని టిడిపి నాయకులు అగతముడి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. మాతల గాంధీ, ఎద్దు దాసునాయుడు, వి.సుధాకర్, టి.తిరుపతి, లోకేష్, వెంకటరమణ, ఎం.కృష్ణ, లక్ష్మణరావు, పి.అమర్, దశరథలు పాల్గొన్నారు.



ఠాగూర్ జయంతి వేడుకల్లో చిన్నారులు

ఘనంగా ఠాగూర్ జయంతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గార మండలం ఆడవరం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యాన 'వేసవి వినోదం' కార్యక్రమంలో భాగంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కథలు చదివించడం, రాయించడం, పద్యాలు నేర్పించడం, ఎక్కాలు నేర్పించడం, ముందు తరగతుల పాఠ్యాంశాలను చదివించడం, డాన్స్ నేర్పించడం, జానపద గేయాలు, దేశభక్తి గేయాలు విద్యార్థులకు నేర్పించారు. జాతీయ గీతం జనగణమన రచయిత, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాల ప్రదర్శన, జనగణమన గీతం నృత్యాలు ప్రదర్శించారు. ముంత తనుజ, అఖిల్, మేఘన, మనస్వి, దీక్షిత, భరత్, నిఖిల్, విజయ రాజు, జతిన్, అనూప్ కుమార్, మేఘన, మనస్వి పాల్గొన్నారు.

మైనారిటీల సత్తా బిజెపికి చూపిస్తాం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ఎస్‌సి, ఎస్‌టి, బిసిల రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బిజెపికి ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో మా సత్తాచూపిస్తామని బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బోకర నారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. బిజెపి ఒక మతతత్వ పార్టీ అని, ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లే బిజెపిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అలాంటి పార్టీతో పొత్తులు పెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలతో పాటు వారికి సహకరిస్తున్న వైసిపికి ప్రజలు తగిన బుద్ధిచెబుతారని అన్నారు. బిజెపి మంత్రులు పలు సమావేశాల్లో రాజ్యాంగాన్ని మార్చుతామని పదేపదే చెబుతున్నారని, ప్రభుత్వ పరిశ్రమలు ప్రయివేటీకరణ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆంధ్రాకు ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. అనంతరం టెక్కలి బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న చింతాడ శ్రీనివాస్‌కు గెలిపించాలని మండలంలోని తాటిపర్తి, నీలంపేట, కురుడు, కురమనపేట, కొత్తపల్లి, లఖందిడ్డి, గంగరాం, కిష్టుపురం, కోటబొమ్మాళి, ప్రకాషనగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించామని తెలిపారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం



ప్రచారం చేస్తున్న ధర్మాన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని గుజరాతీపేటలో రెవిన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మాట ఇచ్చి అధికారం చేపట్టిన చంద్రబాబు ఆ తర్వాత ఆ హామీలను మరచి మహిళలను తీవ్ర వేదనకు గురి చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తాము నాలుగు దఫాలుగా మహిళల రుణాలను మాఫీ చేసి బ్యాంకుల వద్ద గౌరవాన్ని పెంచామన్నారు. మళ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ సంక్షేమ పథకాలు తానూ ఇస్తానని నమ్మబలుకుతున్నారని, ఆయన మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. కార్యక్రమంలో అందవరపు సూరిబాబు, కోణార్క్ శ్రీను, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శిమ్మ రాజశేఖర్, అందవరపు శ్రీను, ఎడ్ల వెంకట్, దూసి నాగేశ్వరరావు, కామేశ్వరి, చీమల తారకేశ్వరరావు, ఎ.అప్పన్న, ఎం.అన్నంనాయుడు, గుంట జ్యోతి, రావులపల్లి సురేంద్ర, మురపాల శ్రీను, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో పోరాడుదాం



ఇచ్ఛాపురం : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రాజు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

అల్లూరి సీతారాం స్ఫూర్తితో పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మండలంలోని ముకుందపురంలో సర్పంచ్ భాస్కరరావు అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు శత వర్థంతి సభను మంగళవారం నిర్వహించారుఎ. ముందుగా అల్లూరి చిత్రపటానికి భాస్కరరావు పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఆదివాసీలను కూడాగట్టి విల్లెంబులు చేతబట్టి రెండేళు వరకు ఏజెన్సీలో సాయుధ పోరాటం నడిపారని అన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం 27 ఏళ్ల యువకుడు తమ ప్రాణాన్ని తృణప్రాయంగా దేశం కోసం ధారబోశాడన్నారు. కార్యక్రమంలో సవర దుర్యోధన, సవర యోగి, ప్రసాద్, నూకయ్య, నారాయణ, దామోదర్ సంజయ్, కుమార్, శివ పాల్గొన్నారు

పలాస : మండలంలోని మామిడిపల్లిలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంకల పాపయ్య పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సోమేశ్వరరావు, తిరుపతి, మోహనరావులు పాల్గొన్నారు. అలాగే మాకన్నపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో కుత్తుమ వినోద్‌కుమార్, సర్పంచ్ సైన దేశయ్య, రాపాక ఢిల్లీరావులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని బూరగాంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి బొట్ట రాములు, సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, మడ్డు సర్వేశ్వరరావు, మడ్డు తిరుపతిరావు, బడియా గాంధీ, లింగరాజు, బద్రి లోకనాథం, దొక్కరి రామారావు, బొట్టా ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

ఇచ్ఛాపురం : మండలంలోని ఇన్నేసుపేటలో జనసేన యూత్ లీడర్ దుంగు భాస్కర్ ఆధ్వర్యాన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉగ్రపల్లి శంకర్, నారాయణ, ఇసురు కూర్మారావు, ఇసురు బలరాం, రోకళ్ల నారాయణ, దుంగు గంగయ్య, ఇసురు లోకేష్, అనపాన మేఘనాథం, దుంగు రమేష్, దుంగు యాదవ్, బన్ని, నవీన్ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు

80 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- కంచిలి

మండలంలోని అంపురం జాతీయ రహదారి వద్ద మంగళవారం రాత్రి ఎస్ఎస్‌టి సభ్యులు నిర్వహిస్తున్న వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు టీం సభ్యులు, డిటి సంతోష్ మాట్లాడుతూ ఇచ్ఛాపురం వైపు నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న బైక్‌ను తనిఖీ చేస్తున్నామని అన్నారు. అందులో మూడు సిమెంట్ సంచులతో సుమారు 40 ప్యాకెట్లు గంజాయిని గుర్తించామన్నారు. ప్యాకెట్టు ఒక్కోటి సుమారుగా రెండున్నర కిలోలు పొందని ఉన్నాయని అన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.4 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు. ప్లాస్టిక్ సంచులను తెరిచే సందర్భంగా నిందితులిద్దరూ అక్కడ నుంచి పరారైనట్లు అధికారులు తెలిపారు. సంఘటనపై కంచిలి ఎస్ఐ రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలను క్షుణ్ణంగా చేస్తున్నామని అన్నారు.

దాడిపై కేసు నమోదు

ప్రజాశక్తి- పొందూరు

మండలం మజ్జిలిపేటలో సోమవారం రాత్రి టిడిపి ఎన్నికల ప్రచారంలో కత్తితో దాడి చేసిన ఘటనపై గ్రామానికి చెందిన గురుగుబెల్లి రమణ, గురుగుబెల్లి భూపతిరావు, అన్నెపు పైడినాయులపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపిపి కూన ప్రమీల, ఆయన సోదరుడు కూన వెంకట సత్యన్నారాయణలపై రమణ కత్తితో దాడి చేయబోగా అక్కడే ఉన్న ఆమె కారుడ్రైవర్ సింగూరు కసవయ్య అడ్డుకున్నాడు. దీంతో ఆయన ఎడమచేయికి గాయాలయ్యాయి. దీంతో అక్కడే ఉన్న భగవతిరావు, పైడినాయుడులు రమణతో కలిసి తిడుతూ చంపేస్తామని, ఎవరు అడ్డువస్తారో చూస్తామంటూ తనను కొట్టినట్లు కసవయ్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సనపల అన్నాజీరావు ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని మునగవలస, కొండవలస గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పథకాలను వివరించారు. ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. రూ.500 గ్యాస్ సిలెండర్, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లఖినేని నారాయణరావు, బొత్స వెంకటరమణ, సీపాన శ్రీరాములు, బొడ్డేపల్లి రామచంద్రరావు, సనపల వరదరాజులు, సనపల వాసుదేవరావు, లకినేని సునీల్ కుమార్, పప్పల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న అన్నాజీరావు

మాట తప్పి మడమ తిప్పిన జగన్


నాగలిని అందజేస్తున్న తిరుమలరావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

గడచిన ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి హామీలిచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వాటికి తిలోధకాలు ఇచ్చి మాట తప్పి మడమ తిప్పాడని టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కూన రవికుమార్ అన్నారు. మంగళవారం సరుబుజ్జిలి మండలంలోని యరగాం, ఎల్.కె.పల్లి, చిగురువలసలో అలాగే ఆమదాలవలస పురపాలక సంఘంలోని 1వ వార్డు తిమ్మాపురం, 19వ వార్డు పాత ఆమదాలవలస, 21వ వార్డు కుద్దిరాం, 9, 10వ వార్డు మెట్టక్కివలస, 5వ వార్డు అక్కివలస, సొట్టవానిపేట, రెడ్డిపేటలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యార్థులందరికి అమ్మఒడి ఇస్తానని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక కుటుంబంలోని ఒక్క విద్యార్థికే ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. మొదటి ఏడాది రూ.15 వేలు, రెండో ఏడాది రూ.14 వేలు, మూడో ఏడాది రూ.13 వేలు ఇచ్చి మాట తప్పి మడమ తిప్పాడన్నారు. సాగునీరు, ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. గడచిన ఐదేళ్లలో నిరుద్యోగ సమస్య పెరిగిందని, రానున్న టిడిపి ప్రభుత్వంలో కాబోయే సిఎం చంద్రబాబు నాయుడు మొట్టమొదటి సంతకం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌పైనేనని తెలిపారు. రవికుమార్ మాట్లాడుతూ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష కోట్ల దిగమింగి 16 నెలలు జైలులో ఉండి బెయిల్‌పై వచ్చిన జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు 151 సీట్లు ఇచ్చి అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. రాష్ట్రంలో అప్పులు, నిరుద్యోగం అరాచకం, అవినీతి మిగిలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కఛాన్స్ ఫలితం రాష్ట్ర తలరాతనే మార్చేసి ప్రజలపై భారాలు పడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా రామ్మోహన్ నాయుడుకు, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పేడాడ సూరపు నాయుడు, శివ్వాల సూర్యం, అంబళ్ల రాంబాబు, గురువు తిరుమలరావు, అత్తులూరి హరి, బస్వా ఉమా మహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతాసాగర్, సంపదరావు మురళి, పాగోటి తవుడు, కింజరాపు సుప్రియ, శివ, తంగి గురయ్య, నాగళ్ల మురళీధర్ పాల్గొన్నారు.

టిడిపిలో జోష్

● బైక్ ర్యాలీతో నూతనోత్తేజం ● పార్టీలో పెరుగుతున్న చేరికలు

ప్రజాశక్తి- కవిటి

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ టిడిపిలో జోష్ పెరుగుతోంది. ముఖ్యంగా కవిటి మండలంలో వేలాది మందితో ఆదివారం నిర్వహించిన బైక్ ర్యాలీ పార్టీలో నూతనోత్తేజం నింపింది. అంతేకాకుండా మండలంలో పార్టీకి ఉన్న పట్టు టిడిపి మరోమారు రుజువు చేసుకుంది. దీంతో ఓవైపు పార్టీలో చేరికలు పెరుగుతుంటే... మరోవైపు ఎమ్మెల్యే అశోక్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ మరింత ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా కూటమి నేతలు, పార్టీ శ్రేణులు, అశేష అభిమానుల తోడుగా కవిటి మండలం కళింగపట్నం, ఇద్దివానిపాలెం, పెద్దకర్రివానిపాలెం, కొత్త పాలెం, పి.కె.పాలెం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఓటరునూ కలిసి ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. గత పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. మరోసారి ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వంద కుటుంబాలు చేరిక

సోంపేటకు చెందిన వైసిపి నాయకులు సానా షణ్ముఖరావు, మల్ల నాగేష్, మల్ల షణ్ముఖరావుతో పాటు సుమారు వంద కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఎమ్మెల్యే అశోక్ వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వీరు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సోంపేట : మండలంలోని మత్స్యకార గ్రామాలైన ఎర్రముక్కాం, సిరిమామిడి గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే అశోక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, బిజెపి కన్వీనర్ నిర్మలారెడ్డిలతో కలిసి గ్రామాల్లో తిరిగారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు ఈ ఎన్నికలతో ముగింపు పలకాలన్నారు. ప్రజలంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


కవిటి : మత్స్యకార గ్రామాల్లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్

'ఉపాధి' చట్టాన్ని చేసింది కాంగ్రెస్


నందిగాం : 'ఉపాధి' కూలీలతో మాట్లాడుతున్న పరమేశ్వరరావు

ప్రజాశక్తి- నందిగాం

ఉపాధి హామీ చట్టం చేసి పేద ప్రజలను వలసపోకుండా నివారించేందుకు కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ అన్నారు. మండలంలోని పాలవలసపేట, కొండతెంబూరు, వి.భర్తపురం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి తనను, టెక్కలి అసెంబ్లీ అభ్యర్థి కిల్లి కృపారాణిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారం ఉన్న సమయంలో ఉపాధి హామీని తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ స్టేట్ కన్వీనర్ బి.గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్

టెక్కలి: బడుగు, బలహీన తరగతుల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అని, పేదల సంక్షేమానికి కృషి చేసే పార్టీ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం టెక్కలి పట్టణంలోని చిరు వ్యాపారులను కలిశారు. మార్కెట్‌లో వ్యాపారం చేసుకుంటున్న వారి వద్దకు వెళ్లి పలకరించారు. ప్రజల కష్టాలను తీర్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ వస్తే అమలు చేయనున్న మేనిఫెస్టోను కూడిన పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జాతీయ కార్యదర్శి బమ్మిడి గంగాధరరావు, పేడాడ సూర్యనారాయణ, డొప్ప వెంకటరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొత్తూరు శైలజ పాల్గొన్నారు.



ఎన్నికల బరిలో 40మంది స్వతంత్రులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం, పలాస

దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలిరోజుల్లో చట్టసభల్లో ఎక్కువ మంది స్వతంత్రులు ఉండేవారు. అప్పట్లో ఎన్నికల వ్యయం తక్కువగా ఉండడం, ఆదర్శభావాలు ఉండేవారిని, సమాజంలో పలుకుబడి ఉండేవారిని, మేదావులను ప్రజలు గెలిపించేవారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో రానురానూ స్వతంత్రులు పాత్ర తగ్గిపోతోంది. రాష్ట్రంలో 1999 తర్వాత స్వతంత్ర అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందలేదు. ఎన్నికల్లో ఖర్చు కోట్లకు చేరడం, ప్రజలు పార్టీలకే ప్రాధాన్యం ఇవ్వడం వెరసి స్వతంత్రుల గెలుపు కష్టతరంగా మారింది. సరదా కోసం.. సాధారణంగా ఎన్నికల్లో పోటీచేయాలని సగటు పౌరుడు భావిస్తాడు.

సరదా కోసం కొందరు

నామినేషన్ దాఖలు చేస్తున్నారు. మరికొందరు పార్టీ అధిష్టానం టిక్కెట్ఇవ్వకపోతే అదే ఉండే తన ప్రత్యర్థిని ఓడించాలన్న కృషితో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. కొందరికి ఆర్థిక, అంగబలం లేకపోయినా స్థానికంగా ఏమాత్రం గుర్తింపు ఉండకపోయినా బ్యాలెట్ పేపర్‌పై తమ పేరు, ఫొటో ఉంటే చాలన్న ఉద్దేశంతో పోటీకి ఆసక్తి చూపుతున్నారు.

డిపాజిట్లు కూడా రావట్లే..

ఒక్కో నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు రెండు, మూడో ఉంటే పోటీలో మాత్రం మొత్తం పది మంది వరకూ ఉంటున్నారు. 2003 వరకు ధరవత్తు తక్కువగా ఉండేది. దీంతో ఎక్కువ మంది పోటీకి ముందుకు వచ్చేవారు. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా స్వతంత్రులు పోటీలో తక్కువ మంది ఉండేందుకు డిపాజిట్ పెంచడంతోపాటు అఫిడవిట్ సమర్పించడం వంటి మార్పులు తీసుకువచ్చారు. ఒక్కసారి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.ఐదు వేలు, బిసి, ఇతర అభ్యర్థులకు రూ.పది వేలుకు పెంచారు. దీంతో నిరుద్యోగులు, ఆసక్తిగలవారు పోటీకి కొంతవరకు దూరమయ్యాయి. స్వతంత్రులు పోటీలో ఉంటున్నా, ప్రస్తుతం మద్యం, డబ్బు ప్రభావంతో డిపాజిట్‌కు నిర్ధారించిన ఓట్లను తెచ్చుకోలేకపోతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మాత్రమే గట్టి పోటీ ఇవ్వగలుగుతున్నారు. ఎన్నికల సంస్కరణలో భాగంగా 2014 తర్వాత నోటాను ఇవిఎంల్లో ప్రవేశపెట్టారు. కొందరు తటస్థ, విద్యావంతులు, పార్టీలపై ఇష్టం లేని వారు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో నోటాకు వచ్చిన ఓట్లు సైతం స్వతంత్రులను రావడం లేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానన్నా ప్రధాన పార్టీలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒక వేల పార్టీ టిక్కెట్ ఇవ్వకపోయినా ఒకటి రెండు రోజులు అసంతృప్తిగా ఉన్నా... తర్వాత సర్దుబాటు చేసుకుని ముందుకు సాగుతున్నారు.



ప్రస్తుత ఎన్నికల్లో..

జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలో 73 మంది పోటీల్లో ఉన్నారు. ఇందులో అధికంగా 40 స్వతంత్రులు కాగా, మిగిలిన తొమ్మిది మంది బిఎస్‌పి, జై భారత్ నేషనల్ పార్టీ, గోండ్వాన దండకారణ్య తదితర పార్టీల నుంచి బరిలో ఉన్నారు. ఇంకా పోలింగ్ ఆరు రోజులు మాత్రమే గడువు ఉంది. ప్రధాన పార్టీలు శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లల్లో ప్రచారం ఉధృతం చేశాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల దాటి నమోదవుతున్నా లెక్కచేయకుండా ప్రజల్లో తిరుగుతున్నారు. అయితే స్వతంత్ర అభ్యర్థులు ఇళ్ల నుంచే బయటకు రావడంలేదు. ఎక్కడా వారి ప్రచారం కనిపించడంలేదు. మేనిఫెస్టోలను సైతం ప్రకటించలేదు. లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో వారి ప్రభావం ఉందని ప్రధాన పార్టీల నాయకులు చెబుతున్నారు. ఎలాగైనా తాము గెలిచే పరిస్థితి లేదు. ఎండలో ఎందుకు తిరగాలని భావించి స్వతంత్ర అభ్యర్థులు ప్రచారానికి సైతం ప్రాధాన్యం ఇవ్వడంలేదు. ఆమదాలవలస నియోజకవర్గంలో పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థులు మాత్రం ప్రధాన పార్టీల నాయకులతో పోటీపడి ప్రచారం సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో జిల్లాలో 2019లో జరిగిన ఎన్నికల్లో 35 మంది స్వతంత్రులు పోటీ చేయగా, ఏ ఒక్కరికీ డిపాజిట్ రాలేదు. గతసారి జరిగిన ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గంలో నోటాకు 4,217 ఓట్లు రాగా, ఒక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తికి 150 ఓట్లు మాత్రమే రావడం విశేషం. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ప్రధాన పార్టీల నాయకులు బేరసారాలకు వచ్చి కొంతమేర డబ్బులు ముట్టజెబుతారని భావించి కొందరు బరిలో దిగుతున్నారు.

రెడ్డి శాంతి ఇంటింటా ప్రచారం

మెళియాపుట్టి ప్రతి పేదవాడి ఇంటికీ పథకం అందించిన ప్రభుత్వం వైసిపి అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని చాపరలో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పాలన మనమే చేసుకునేలా మనకు ఒక అవకాశం కల్పించిన నాయకుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఇంత గొప్ప ప్రభుత్వం మళ్లీ రావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, పాడి అప్పారావు, పల్లి యోగి, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, సర్పంచ్‌లు బోసి రామారావు, కరణం శశిభూషణరావు, పెద్దింటి శ్రీనివాసరావు, సిద్ధిపాలెం గౌరేష్ పాల్గొన్నారు.

పలువురు చేరిక

కొత్తూరు : మండలంలో పొన్నుటూరుకు చెందిన టిడిపి నాయకులు కె.అప్పలనాయుడు, సురేష్, పుట్టంశెట్టి శ్రీనుతో పాటు 50 కుటుంబాలు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సారిపల్లి ప్రసాదరావు, రమేష్, చింతాడ సూర్యనారాయణ, కలమట రమేష్, చింతాడ సూర్యనారాయణ, పి.సాధుబాబు, అశోక్ కుమార్, ధర్మారావు, రాజులు నాయుడు, పి.జగన్, బి.గిరి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న రెడ్డి శాంతి

శివాజీ మౌనమే వంశధార శివారు భూములకు శాపం

పశుపశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

అప్పటి పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ మౌనమే వంశధార శివారు భూముల రైతులకు శాపంగా మారిందని పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆరోపించారు. మండలంలోని నగరంపల్లి, పెద్ద బడాం, మహాదేవిపురం, బెండి, పెద్ద బొడ్డపాడు, సీతాపురంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బహిరంగ సభల్లో మాట్లాడుతూ వంశధార శివారు ప్రాంతానికి సాగు నీరు అందకుండా చేసింది గౌతు శివాజీ అన్నారు. టెక్కలి ప్రాంతంలో అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు అనధికారికంగా 17 లిఫ్ట్ ఇరిగేషన్లు కడుతుంటే అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న శివాజీ ఏమి చేశారని ప్రశ్నించారు. శివాజీ కుమార్తె శిరీష వచ్చి రైతులపై మొసలి కన్నీళ్లు కారిస్తే నమ్మే స్థితిలో ఎవరూ లేరన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాతే అభివృద్ధి జరిగిందన్నారు. ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం నిర్మించిన కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యులు లేరని కారుకూతలు కూస్తున్నారని, విమర్శలు మానుకొని ఆస్పత్రిని సందర్శిస్తే వాస్తవాలు తెలుస్తాయని హితవుపలికారు. దశాబ్దాలుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే రూ.700 కోట్ల వ్యయంతో సుజలధార పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తూ ప్రజలకు శాశ్వత దాహార్తి తీర్చే కార్యక్రమం వైసిపి పాలనలోనే జరిగింది అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి మద్దతుగా ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు హనుమంతు వెంకటరావుదొర, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, వైస్ ఎంపిపి తమ్మినాన శ్రావణి, ప్రతినిధి తమ్మినాన శాంతారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

ఆన్‌లైన్‌లో ఓటర్ల స్లిప్‌లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎన్నికల రోజున పోలింగ్ బూత్‌లోకి వెళ్లే ప్రతి ఓటరు ఓటర్ల జాబితాను వెదుక్కోకుండా నేరుగా స్లిప్‌లను తీసుకెళ్లి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది. అయితే రాజకీయ పార్టీలు అభ్యర్థుల తరపున పోలింగ్ బూత్‌ల వద్ద ఈ ప్రక్రియ నిర్వహిస్తుంటారు. కొందరైతే ముందు రోజే ఇంటింటికీ వెళ్లి తమ అభ్యర్థికి ఓటు వేయాలని చెపుతూ ఓటరు స్లిప్‌లను అందజేస్తారు. అయితే ఈసారి

మీకు తెలుసా?

పోలింగ్ ముందు రోజున స్లిప్‌లు పంపిణీ సమయంలో అభ్యర్థుల తాయిలాలు, ప్రలోభాలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన ఎన్నికల సంఘం బూత్ స్లిప్‌లను ఆన్‌లైన్‌లో పొందడానికి వీలు కల్పించింది. ఇప్పుడు ఏ పార్టీ వాళ్ల దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎలక్షన్ బూత్ స్లిప్‌ల కోసం 1950కి ఎస్‌ఎంఎస్ చేస్తే సరిపోతుంది. ECI spEs మీ ఓటరు ఐడి కొడితే చాలు 15 సెకన్లలో సంభందిత ఫోన్ నంబరుకే ఎలక్షన్ బూత్ స్లిప్ వస్తుంది. ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం సాంకేతిక సదుపాయాన్ని కల్పిస్తోంది. జిల్లా ఎన్నికల సంఘం నుంచి స్లిప్ అందుబాటులోకి వస్తుంది.

వలస ఓటర్లపై దృష్టి

టెక్కలి : ఐదేళ్ల కొకసారి వచ్చే ఎన్నికల సమయంలోనే నాయకుడుకి ఓటరు మహాశయుడు గుర్తుకొస్తాడు. అందుకే సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో వలస ఓటర్లపై పోటీ చేసే నాయకుల దృష్టి సారించారు. తమ ప్రాంతానికి చెందిన ఓటరు ఎక్కడెక్కడ ఉన్నారు... వాళ్ళు ఎమి చేస్తున్నారు.... అని ఆరా తీస్తున్నారు. పోలింగ్ సమయానికి వీరందరిని రప్పించేందుకు ఏమి చేయాలనేదానిపై ప్రధాన పార్టీల నాయకులు ఆలోచనలో పడ్డారు. ఇందుకు సంబంధించిన బాధ్యతలను ద్వితీయ శ్రేణి నాయకులకు అప్పగించారు. కొందరు వలస ఓటర్లు రైళ్ల ద్వారా వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయగా, మరికొందరు బస్సులపై వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. దీంతో బస్సులను ఏర్పాటు చేసి అక్కడ బయలు దేరినప్పటి నుంచి ఇక్కడకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకుని మరలా తిరిగి వెళ్ల వరకు అయ్యే ఖర్చులను భరించేందుకు నాయకులు సిద్ధం కావడం గమనార్హం. కాగా, అధిక శాతం మంది వలస ఓటర్లు తెలంగాణా రాష్ట్రంలో వివిధ జిల్లాలో ఉండడంతో వారందరినీ సమీకరించి తీసుకొచ్చేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. ఈ ఎన్నికల్లోనే ఈ విధానాన్ని నాయకులు పాటించినప్పటికీ అప్పట్లో తెలంగాణాలో ఉన్న ప్రభుత్వం సహకరించకపోవడంతో గత ఎన్నికల్లో వలస ఓటర్లని తీసుకురాలేకపోయారు. గత ఎన్నికల్లో జరిగిన లోపాల్ని గుర్తించిన నాయకులు ముందస్తుగానే అక్కడి పరిశ్రమల యజమానులతో మాట్లాడి, కార్మికులుగా ఉన్న వలస ఓటర్లని రప్పించుకునేందుకు ఒప్పందం చేయించుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికలకు ఓటర్లని రప్పించేందుకు నాయకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ప్రచారానికి వైస్ చైర్‌పర్సన్ దూరం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎన్నికల ప్రచారంలో తనకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదని, అడుగడుగునా తనను అవమానపరిచారని, అందుకు ఈ ఎన్నికల్లో మౌనం పాటించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి నిర్ణయించుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని మహిళా సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లతో మంచి పరిచయాలు, మంచి పట్టు ఉంది. అయితే చైర్‌పర్సన్‌గా తనస్థాయికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, తను చేపట్టిన ప్రచార కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించి తనకు అవమనపరిచారని కార్యకర్తల వద్ద వాపోయారు. తనని కేవలం జనసమీకరణకు, పార్టీ పనులకు మాత్రమే వాడుకుంటున్నారు తప్పితే కనీసం గుర్తింపు ఇవ్వడం లేదని మొరపెట్టుకున్నట్లు సమాచారం. తన ఇబ్బందులు శాసనసభ, లోకసభ అభ్యర్థులకు, పార్టీ పరిశీలకులకు తెలియజేసినా... తగిన రీతిలో స్పందన లేదని తెలిసింది. అందుకే ఈ ఎన్నికల్లో మౌనం పాటించాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఆమె మౌనం పాటిస్తే పార్టీకి ఎన్నికల్లో కొంతమేర నష్టం జరగవచ్చునని భోగట్టా. అదే ఆమె వేరే నిర్ణయం తీసుకుంటే పార్టీకి గట్టి దెబ్బ తగలవచ్చు. మంగళవారం నిర్వహించిన సిఎం రోడ్ షో ఏర్పాట్లలో ఇంకా పలువురు నేతలు అసంతృప్తిలో ఉన్న విషయం బయటపడింది.

ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలి


ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- పలాస

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయని, వారికి అడ్డుగా నిలబడి రాష్ట్రాన్ని కాపాడాలంటే ఇండియా ఫోరం అభ్యర్థులను తప్పకుండా గెలిపించాల్సిన అవసరం ఉందని సిపిఎం నాయకులు ఎన్.గణపతి అన్నారు. మండలంలో బుడాంబో, సాబకోట, కొండలోగాం, సింగుపురం, మాణిక్యపట్నం తదితర గ్రామాల్లో మంగళవారం ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబుకును గలిపించాలని మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహించాయన్నారు. ఎక్కడ చూసినా అసంపూర్తిగా పనులు, బాగుచేయని రిజర్వాయర్లలతో రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తిచేస్తామని చెప్పి తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. గిరిజన గ్రామాల్లో కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు, ఎంపి అబ్యర్థి పేరాడ పరమేశ్వరరావు హస్తం గుర్తుపై ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎ.కృష్ణారావు, బి.నాగరాజు, ఎస్.గురునాథ్‌లు పాల్గొన్నారు.

'ఆఫ్‌షోర్'ను పూర్తి చేస్తాం

ప్రజాశక్తి- పలాస

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పలాస నియోజకవర్గంతో పాటు నందిగాం, మెళియాపుట్టి మండలాలకు సాగునీరు అందించే ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మాణం పూర్తి చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో అంతరకుడ్డ, కాశీబుగ్గల్లో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పటి సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. ఆ తరువాత వచ్చిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నిర్మాణం పూర్తి చేయలేకపోయాయని అన్నారు. దీంతో మున్సిపాలిటీలోని ప్రజలు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రైల్వే వంతెన పూర్తి చేయడమే కాకుండా... తాగునీరు అందిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొర్ల హేమారావుచౌదరి, బద్రి సీతమ్మ, దుంపల చలవతి, కె.విశ్వనాథం, వెంకటరావులు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న త్రినాథ్‌బాబు

బాబు బూటకపు హామీలను నమ్మరు

ప్రజాశక్తి- పొందూరు

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశ్యంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ఇచ్చిన బూటకపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పీకర్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. మండలం తోలాపి, పిల్లలవలస, ధర్మపురం, బురిడి కంచరాం, నందివాడ, కేశవదాసుపురం, నరసాపురంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరలా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2019లో మ్యానిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసామన్నారు. పలుమార్లు సిఎంగా పనిచేసిన చంద్రబాబు చెప్పుకోవడానికి ఒక్క మంచి పథకమైనా ఉందా అని ప్రశ్నించారు. మరలా ఫ్యాన్ గుర్తుకే ఓటువేసి అఖండ విజయాన్ని అందించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ దుంపల రామారావు, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పిఎసిఎస్ ఛైర్మన్ కొంచాడ రమణమూర్తి, సర్పంచ్‌లు మొదలవలస పాపారావు, గంట్యాడ రమేష్, పప్పల రాధాకృష్ణ, మొకర శంకరరావు, వైసిపి వాణిజ్య విభాగం కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, వైసిపి మండల జెసిఎస్ బాడాన వెంకట కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సర్పంచ్ రేగిడి లక్ష్మి, బి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.


పిల్లలవలసలో ప్రచారం చేస్తున్న తమ్మినేని సీతారాం



రక్తదానం చేస్తున్న డాక్టర్ వెంకటరావు

వైద్యుడే రక్తదాత

ప్లేట్‌లెట్స్ దానం చేసిన వెంకటరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ఎ1 ఆస్పత్రిలో రోజుల పసిపాప మౌనిక అనారోగ్యానికి గురై చికిత్స పొందుతోంది. ఆమెకు అత్యవసరంగా ప్లేట్‌లెట్స్ అవసరమవ్వడంతో రక్తనిధి కేంద్రాలను సంప్రదించారు. ఎక్కడా ఆమెకు సంబంధించిన ప్లేట్‌లెట్స్ లభ్యం కాకపోవడంతో వైద్యం అందిస్తున్న ఎ-1 ఆస్పత్రి ఎండి డాక్టర్ మూల వెంకటరావు తన బ్లడ్‌గ్రూప్ మ్యాచ్ కావడంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏబైవేలు ప్లేట్‌లెట్స్ దానం చేశారు. చిన్నారి ప్రాణాలు కాపాడారు. నగరంలో నిల్వలు తక్కువ ఉండటం, అందులోనూ వేసవి భయానికి దాతలెవ్వరూ ఆసక్తి చూపించక పోవడంతో తానే రక్తదానం చేసేందుకు వైద్యులు ముందుకొచ్చారని రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్ మోహనరావు తెలిపారు. నగరంలో రక్తనిధి కేంద్రాల్లో నిల్వలు అందుబాటులో లేవని, దాతలు ముందుకొచ్చి రక్తదానం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చిన్నారి మౌనిక తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.


కాశీలో నృత్య ప్రదర్శనలో పాల్గొన్న అవంతిక బృందం

కాశీలో శ్రీకాకుళం బృందం నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కలలు సాకారం చేసుకునేందుకు కళాకారులకు అనేక అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు సాధన చేయాల్సిన అవసరం ఉందని నృత్యకళాకారిణి జక్కువ అవంతిక పేర్కొన్నారు. ప్రసిద్ధ శైవ క్షేత్రం కాశీలో శ్రీ వాగ్దేవి వాయిద్య, సంగీత, కళానృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన నృత్యాంజలి కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని పొలాకి గ్రామానికి చెందిన శ్రీ సాయి నటరాజ నృత్య నికేతన్‌కు ఆహ్వానం రావడంతో కాశీలోని గంగా ఘాట్‌లో సోమవారం తమ బృందం నృత్య ప్రదర్శన ఇచ్చారు. అవంతికతో పాటు శిష్య బృందం తేజస్విని, లేఖనతో కలిసి ఆమె నృత్య ప్రదర్శన ఇచ్చారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని పొన్నాడలో లయన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యాన మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు పొన్నాడ. రవికుమార్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. సన్‌రైజ్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ ఆధ్వర్యాన వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా సుగర్, బిపితో పాటు రక్త నమూనాల సేకరణ, వైరల్ జ్వరాలు, నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 160 మంది వరకు గ్రామస్తులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే ప్రజలు, వృద్ధులు నగరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

మిలీనియం మహనీయుడు కార్ల్ మార్క్స్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మిలీనియం మహనీయుడు కార్ల్ మార్క్స్ అని, దాస్ కాపిటల్ వంటి రచనల ద్వారా శ్రామిక జీవులను చైతన్య పర్చి వారి పక్షాన పోరాడిన యోధుడని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కారల్ మార్క్స్ జయంతి జనవిజ్ఞాన వేదిక, యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, జనవిజ్ఞాన వేదిక జిల్లా పాటర్న్ బొడ్డేపల్లి మోహన రావు, జనవిజ్ఞాన వేదిక పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి మురళీధర్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహనరావు, సంపతిరావు కిషోర్ కుమార్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి జనార్ధనరావు, జిల్లా ఉపాధ్యక్షులు సామ సంజీవరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి తదితరులు హాజరై మాట్లాడారు. 'పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అన్న నినాదంతో ప్రపంచ కార్మికులను ఏకం చేసిన మహనీయుడన్నారు. యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు, జిల్లా సహాధ్యక్షులు దాలయ్య, కోశాధికారి బి.రవికుమార్, హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

జంగాలపేటలో అన్నదానం

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని ఉప్పినివలస పంచాయతీ పరిధిలో ఉన్న జంగాలపేటలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న అభయాంజ నేయ స్వామి పంచమ వార్షికోత్సవం సందర్భంగా అలాగే హనుమాన్ జయంతి పురస్కరించుకొని నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహాన్నదాన కార్యక్రమంలో జంగాలపేట, ఉప్పినివలస, కొల్లివలస గ్రామాల నుంచి 2వేల మంది ప్రజలు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కరణం తేజు వర్ధన్, కరణం కృష్ణం నాయుడు, భానోజీ నాయుడు, శ్రీకాంత్, వాసు, రాంబాబు, గోవిందరావు, వెంకటరావు, హరిబాబు పాల్గొన్నారు

చిత్రలేఖనం పోటీల్లో విజేత కావ్య

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జాతీయస్థాయి ఇంటాక్ చిత్ర లేఖనం పోటీల్లో ప్రాంతీయ విజేతగా న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థిని పి.కావ్య నిలిచింది. ఈ ఏడాది న్యూఢిల్లీ ఇంటాక్ ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో మై మాన్యుమెంట్స్ సెర్స్ అనే అంశంపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఇంటాక్ శ్రీకాకుళం చాప్టర్ ప్రాంతీయ అవార్డ్‌ను గెలుచుకుంది. జాతీయస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 101 ఇంటాక్ చాప్టర్లు పాల్గొన్నాయి. ఈ అవార్డును ఆమె దక్కించుకుంది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్, ఇంటాక్ కన్వీనర్ నూక సన్యాసిరావు, వావిలపల్లి జగన్నాథ నాయుడు, నటుకుల మోహన్ తదితరులు అభినందించారు.

'సూపర్ సిక్స్'పై ప్రచారం

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని మొదలవలస, బొడ్డేపల్లి గ్రామాల్లో టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపిపి కూన ప్రమీల మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలోని తాపీమేస్త్రి కాలనీ, ఎరుకులపేట, ఎరుకుల కాలనీ, లక్ష్మింపేట, జోగెన్నపేటలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మొదలవలస సీతా రామారావు, బాడాన హారిక, టిడిపి మండల ఉపాధ్యక్షుడు బాడాన శేషగిరినాయుడు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు, మాజీ సర్పంచ్‌లు అనకాపల్లి విజయలక్ష్మి, మొదలవలస ధనలక్ష్మి, బొడ్డేపల్లి సత్యం, టిడిపి నాయకులు దుంపల సన్యాసిరావు, వరదరాజులు పాల్గొన్నారు.


మొదలవలసలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రమీల

మరోసారి అవకాశం ఇవ్వండి


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

ప్రజాశక్తి- లావేరు

ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపించి మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ కోరారు. మండలంలోని అదపాకలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులనుద్దేశించి చైతన్యరథంపై నుంచి మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసిపి రావాలని, సిఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వం రావాలన్నారు. కూటమి అభ్యర్థుల మాటలు నమ్మకుండా ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం. సీతం నాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీను, సర్పంచ్ గొర్లె శశికళ, మాజీ సర్పంచ్‌లు గొర్లె అప్పలనాయుడు, నడిమింటి కుమారి, ఎంపిటిసి గంట్యాడ సత్యం పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబు అవసరం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు నాయుడు అవసరమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. మండలంలోని గుల్లలపాడు, బెండి, నువ్వలరేవు గ్రామాల్లో మంగళవారం ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని అన్నారు. తనకు ఒక అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను కోరారు. శివారు ప్రాంతాలకు సకాలంలో నీరు అందించే బాధ్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం టిడిపి సమాన ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ దుర్గారావు, దువ్వాడ హేమాబాబుచౌదరి, కణితి సురేష్, మోహనరావు, ఎ.ఉమామహేశ్వరరావు, సాంబమూర్తి, కె.కిరణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గౌతు శిరీష

ఇదే పేదోడి డీమార్టు

ప్రజాశక్తి- టెక్కలి

రానురాను మానవుని అవసరాలు మారుతున్నాయి. ఒక్కో తరగతి నుంచి ఒక్కొక్క విధానంలో తమ నిత్యావసర వస్తువులు సరుకులు కొనుగోళ్లు చేసుకుంటున్నారు. వ్యాపార రంగం విస్తరించే క్రమంలో భాగంగా వినియోగదారుని వద్దకే వస్తువులు అమ్మకాలు సాగుతున్నాయి. ఈ క్రమంలోనే వీధుల్లోకి వచ్చి సరుకులు అమ్ముకునే వ్యక్తుల సంచార వ్యాపారాలు జోరెక్కుతున్నాయి. కలకత్తా నుంచి కొందరు వ్యక్తులు వచ్చి ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలు చేపడుతున్నారు. ద్విచక్ర వాహనాన్ని తన వ్యాపారానికి అనుకూలంగా మార్చుకుని ప్లాస్టిక్ వస్తువులను వీధుల్లోకి తీసుకొచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. ఏ వస్తువు కొన్నా రూ.20 అని చిన్న మైక్ సెట్ ద్వారా ప్రచారం చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. తక్కువ ధరలకే వీధుల్లోకి వచ్చే ఈ ప్లాస్టిక్ వస్తువులనూ వినియోగదారులు కొనుగోళ్లు చేస్తుండడంతో వీటికి డిమాండ్ పెరుగుతుంది. ఇంటికి అవసరమైన వస్తువులు తమ ముంగింటకే తక్కువ ధరకు వస్తుండడంతో వినియోగదారులూ కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఏదేమైనా కలకత్తా నుంచి ఇక్కడకి ప్లాస్టిక్ వస్తువులు తీసుకొచ్చి ద్విచక్ర వాహనంపై అమ్మకాలు సాగిస్తున్న వీరికి, పేదవానికి ఇదే డీమార్టు కావడం విశేషం.


ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తున్న మహిళ



ప్రచారం చేస్తున్న చక్రవర్తిరెడ్డి

ఒక్క అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క అవకాశం తనకి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాసుపత్రి చక్రవర్తి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని బొణమాలి, మఠం, సరియాపల్లి, బురదపాడు పంచాయతీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీతో మాట్లాడి హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్య పాపారావు, వాసు, ప్రసాద్, హేమసుందర్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఓంశ్రీకృష్ణ

రెడ్డి శాంతి తనయుడు ప్రచారం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయమని వైసిపి ప్రభుత్వం పనిచేసిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓంశ్రీకృష్ణ, అల్లుడు రుసిత్ అన్నారు. మండలంలోని పట్టుపురంలో రెడ్డి శాంతికి మద్దతుగా ఇంటింటికీ వెళ్లి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా రెడ్డి శాంతిని, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.లక్ష్మి, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ కుమార్, పల్లి యోగి, శ్రీనివాసరావు, పి.జయముని రావు, సాయిరాం, భాస్కర్‌దాస్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో వెంకన్న చౌదరి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- పలాస

పలాస టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి సమక్షంలో మండలంలోని మామిడిపల్లికి చెందిన వైసిపి నాయకులు మంగళవారం టిడిపిలో చేరారు. వీరికి టిడిపి నాయకులు యార్లగడ్డ వెంకన్న చౌదరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలోకి చేరిన వారిలో మామిడి పాపారావు, వంకల పాపారావు, వంకల మోహనరావు, వంకల మురళి, బొడ్డు దేవరాజు ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్‌కుమార్, కార్యదర్శి దువ్వాడ సంతోష్‌కుమార్, టిడిపి నాయకులు వంకల కామయ్య, సారా జోగారావు, మురిపింటి కుమార్‌రాజా, ఖగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇష్టపూర్వకంగానే టిడిపిలో చేరా

ప్రజాశక్తి- పలాస

తాను ఇష్టపూర్వకంగా టిడిపిలో చేరానని వైసిపి మాజీ నాయకుడు, 23వ వార్డు గూన మన్మథరావు అన్నారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తాను టిడిపిలో సోమవారం చేరానని, కొంతమంది సోషల్ మీడియాలో తనపై తప్పుడు పోస్టులు పెట్టి మానసికంగా హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల కాలంలో వైసిపి కోసం కష్టపడి పనిచేశానని, తనకు సరైన గుర్తింపు లేకపోవడంతో టిడిపిలోకి వెళ్లిపోయాయని అన్నారు.



మన్మథరావు

వారెవ్వా... అదిరింది బాసూ

ప్రజాశక్తి- టెక్కలి

మండు టెండల్లోను, వర్షాలు పడుతున్న సమయంలోను ద్విచక్రవాహనంపై ప్రయాణం చేయాలంటే కష్టంగా ఉంటుంది కదా. ఉన్నత కుటుంబానికి చెందిన వారైతే ఆ సీజన్లో కారుల్లో ప్రయాణం చేస్తుంటారు. మరి సామాన్య, మధ్య తరగతి కుటుంబీకుల పరిస్థితి అయోమయం. అందుకే ఈ ద్విచక్ర వాహనదారుడు మారుతున్న సాంకేతికతని అందిపుచ్చుకున్నారు. వేసవి, వర్షాల సీజన్లో కూడా యథేచ్ఛగా వాతావరణానికి భయపడకుండా ద్విచక్రవాహనంపై ఎంత దూరమైనా ప్రయాణం చేసే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ద్విచక్ర వాహనం ట్యాంకుపై బెల్టులతో సులువుగా అమర్చబడే గొడుగును ఏర్పాటు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో రూ.ఏడు వేలు విలువజేసే ఈ గొడుకు అతి తేలికగా ఫైబర్‌తో తయారు చేయబడింది. ముందుకు ఎండ వేడిమి, వర్షాకాలంలో చినుకులు పడకుండా పొడుగాటి గ్లాస్‌తో చూపరులను ఆకట్టుకునే విధంగా ఉంది. వంద కిలోమీటర్ల స్పీడులో వాహనాన్ని నడిపినా గొడుగు చెక్కు చెదరకుండా ఉందని వాహనదారుడు తెలిపారు. ఎండలు, వర్షాలు నుంచి ఉపశమనాన్ని కల్పిస్తూ... ద్విచక్రవాహనంపై ఏర్పాటు చేసుకునే ఈ గొడుగు సౌకర్యం బాగుంది కదా.



బైక్‌కు అమర్చిన గొడుగు

రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం

కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏటా రూ.20 వేలు పంట పెట్టుబడి సాయం అందిస్తుందని ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం లోని కుజ్జిపేట, పొడుగుపాడు, దుర్గంపేట, సీతన్నపేట, ఊడికలపాడు, దీపుర్లపాడు, కురుడు, దంత, కమలనాభ పురం, మాసాహెబ్‌పేట, తాటిపర్తి, మూలపేట, లఖం దిడ్డి, గంగరాం, యలమంచిలి, గుంజిలోవ, పొడుగుపాడు, బిర్లంగి, సరియాబొడ్డపాడు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ టిడిపి ద్వారానే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందు తాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఎప్పుడు పోతుందా... చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారం చేపడతారా? అని కోట్లాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రామ్మోహన్ నాయుడును సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ తెలుగు యువత మహిళా అధ్యక్షులు పూజారి శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల నాయకులు కింజరాపు హరివర ప్రసాద్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామ కృష్ణ, అప్పారావు, గొండు లక్ష్మణరావు, హనుమంతు అప్పల రాజు పాల్గొన్నారు. అలాగే దంతలో పలువురు వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. చేరిన వారిలో వెలమల శ్రీను, తండ్యాల మహాలక్ష్మి, బొమ్మాళి అప్పన్న, బడాన అప్పన్న, శిమ్మ అప్పన్న, బడాన సింహాచలం, శిమ్మ సిమ్మయ్య, ఆదినారాయణ, దాసరిపేట నుంచి 10 మంది చేరారు.



టిడిపిలో చేరిన వారితో అచ్చెన్నాయుడు

మందస ప్రాంతాన్ని నాశనం చేశారు



టిడిపిలో చేరిన వారితో గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మందస ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు సరికదా... సర్వనాశనం చేశారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష ఆరోపించారు. పలాస టిడిపి కార్యాలయంలో మందస టౌన్‌కు చెందిన 40 మంది వైసిపి నుంచి టిడిపిలోకి చేరారు. వారికి గౌతు శిరీష పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి గౌతు శివాజీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మందస ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టారని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో ఉన్న రిజర్వాయర్లకు మరమ్మతులు చేపట్టలేదని, దీంతో ఈ ఐదేళ్ల పంట భూములకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే మందస ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీనిచ్చారు. పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్ నిమ్మల దుదిప్పి, వంకల రమేష్, తులసి, శ్రీను, హేమంత్, పాలక కృష్ణ, మోహన్‌సాహు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, డొంకూర్ తిరుపతి, లింగరాజు, మందస గ్రామ అధ్యక్షుడు కృష్ణ, రాజ మహేష్, కె.నగేష్ పాల్గొన్నారు. అలాగే పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు నుంచి వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో వజ్జ బాబురావు, లోడగల కామేశ్వరరావు, గాలి కృష్ణ, బడ్డ నాగరాజు, సప్ప నవిన్, అంబటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బూటకపు హామీలు నమ్మొద్దు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

చంద్రబాబు నాయుడు బూటకపు హామీలను నమ్మొద్దని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన నాయకులు జగన్ అని ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని అయోధ్యపురం, మొదుగువలస, బన్నువాడ, తలగాం, తెలినీలపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచార భాగంగా సోమవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులు, నాడు-నేడు పథకం ద్వారా అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతి పంచాయతీలోనూ సచివాలయం, హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్ పరిపాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు చింతాడ మంజు, మండల పార్టీ అధ్యక్షులు కిల్లి అజయ్‌కుమార్, సర్పంచ్ గొండెలి సుజాత, ఎంపిటిసిలు పీత హేమలత, కూన పార్వతి, వాకాడు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



బైక్‌పై ప్రచారం చేస్తున్న శ్రీనివాస్, తిలక్

సిఎం దృష్టికి తాగునీటి సమస్య

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పురపాలక సంఘానికి సంబంధించిన సమగ్ర తాగునీటి పథకం పనుల్లో జాప్యం జరుగుతున్నాయని, దీంతో నీటి సమస్య ఉందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. సిఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్ఛాపురంలో మంగళవారం నిర్వహించిన రోడ్ షో అనంతరం ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1, 2, 3 వార్డులకు తాగునీటి సదుపాయం లేక అక్కడి ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నామని వివరించారు. అయినా పూర్తిస్థాయిలో నీటిని అందించలేకపోతున్నామని అన్నారు. చుట్టుపక్కల మండలాల్లో కల్పించిన ఉద్దానం ప్రాజెక్టు నుంచి వస్తున్న తాగునీటి సదుపాయం ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ప్రజలకూ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షేమాన్ని ఆపుతుంది చంద్రబాబే

ప్రజాశక్తి- టెక్కలి రూరల్



శ్రీనివాస్

సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా ఎన్నికల కమిషన్ అడ్డుపెట్టుకొని చంద్రబాబునాయుడు ఆపుతున్నాడని ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యా దీవెన, చేయూత వంటి పథకాలకు సిఎం జగన్ బటన్ నొక్కినప్పటికీ విడుదల చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అండదండలతో, ఎన్నిక కమిషనర్‌కు ఫిర్యాదు చేసి నిలుపుదల చేశారని ఆరోపించారు. మళ్లీ జగన్ సిఎం అయిన వెంటనే నిధులను విడుదల చేస్తామని అన్నారు. వృద్ధులకు ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ చేస్తుంటే... నిమ్మగడ్డ ప్రసాద్‌తో ఫిర్యాదు చేయించి ఇవ్వనవకుండా అడ్డుకున్నారని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేని వ్యాఖ్యానించారు. కూటమి పేరుతో మరలా ప్రజలకు మోసం చేయడానికి వస్తున్నారని, ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.



ప్రచారం చేస్తున్న గోవిందరావు

'ఎంజిఆర్' ప్రచారం

ప్రజాశక్తి- కొత్తూరు

ఒక్క అవకాశం ఇస్తే... అభివృద్ధి చేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని కడుమ, హంస, హంస కాలనీ, బలద, మాకవరం, కొద్దిగాం గ్రామాల్లో లోతుగెడ్డ తులసీవరప్రసాదరావుతో కలిసి సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. అలాగే గోవిందరావు సతీమణి సుధీష్ణ కూడా నీలకంఠపురం, నాయుడుగూడ, మురళీపేట గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అగతముడి అరుణ్‌కుమార్, కొమరాపు వెంకటరావు, మాతల గాంధీ, మజ్జి వెంకటరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రచారం

పలాస : టిడిపి హయాంలోనే యాదవులకు సుస్థిర స్థానం కల్పించిందని టిడిపి బిసిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు అన్నారు. మండలంలో టెక్కలిపట్నం, రేగులపాడు, కమలాపురం గ్రామాల్లో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకు ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష, ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యాదవుల సంఘ నాయకులు దాసరి తాతారావు, అంబటి కృష్ణమూర్తి, కొరికాన శంకరరావు, డి.నర్సింహులు, కొండె నర్సింహులు, జోగ సింహాద్రి, సప్ప చిరంజీవి, అంబల లక్ష్మణ, ఉంగ భుజంగరావు, అవుగాన దశరథ, అవుగాన షన్ముఖరావులు పాల్గొన్నారు.

ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలి


ప్రచారం చేస్తున్న సిపిఎం, కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలను, బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిని ఓడించాలని, ఇండియా ఫోరం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం ఎచ్చెర్ల మండలంలో ఇండియా ఫోరం తరపున కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరిమజ్జి మల్లేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఇండియా ఫోరం తరపున సిపిఎం, కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎచ్చెర్ల, చిలకపాలెంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొవ్వాడలో అణుపార్కు పెట్టి ప్రజల జీవితాలతో చెలగాట మాడుతుందని విమర్శించారు. మానవతప్పిదం వలన, యంత్రలోపం వలన ఏ చిన్న ప్రమాదం జరిగినా అనుధార్మికతతో కాకినాడ నుంచి ఒడిశా ఛత్రపూర్ వరకు సమస్త జీవకోటి సర్వనాశనం అయిపోతుందన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలను బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిని ఓడించాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో టిడిపి, జనసేన జత కట్టడం ఎవరికి మోసం చేయడానికని ప్రశ్నించారు. బిజెపి దేశంలో ప్రజా స్వామ్యం, లౌకికతత్వం, ఫెడరల్ వ్యవస్థను పథకం ప్రకారం ధ్వంసం చేస్తుందని, పౌరహక్కులు కాలరాస్తుందని వారు విమర్శించారు. ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్, పోర్టులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, రోడ్లు, విద్యుత్, ఆయిల్ సెక్టార్, రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల పరం చేసిందన్నారు. ప్రజల సంపదను, ప్రకృతి వనరులను కార్పొరేటర్ సంపదగా బిజెపి మార్చేస్తుందన్నారు. బిజెపి విధానాలతో పరిశ్రమలు మూసి వేయబడుతున్నాయని, కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. అటవీహక్కుల చట్టాన్ని రద్దుచేసి గిరిజనుల భూములకు రక్షణ లేకుండా చేసిందని, కార్మికవర్గం తరతరాలుగా పోరాడి సంపాదించుకున్న కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. కొండలను, గనులను అంబానీ, ఆధానీకి బిజెపి అప్పగించిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్, ఉత్తరాంధ్రకి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలని, ఇండియా ఫోరం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తోనంగి నందోడు, కొరాడ అప్పన్న, పి.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


రెడ్డిపేటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

ఖరీఫ్ సాగుపై అవగాహన

ప్రజాశక్తి- పొందూరు

మండలం పుల్లాజీపేట (రెడ్డిపేట) గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రానున్న ఖరీఫ్ పంటల సాగుపై ముందుస్తుగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.భాగ్యలక్ష్మి, కెవికె శాస్త్రవేత్త డా.కిరణ్ మాట్లాడుతూ ఎస్ఎంఎస్ ప్లాట్ ప్రొడక్షన్, వేసవి దుక్కులు వలన ఉపయోగాలు, విత్తన ఎంపిక, భూసార పరీక్షలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మట్టి నమూనాల ఉపయోగం వంటి పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే అందుబాటులో ఉన్న వరి విత్తనాల రకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

ఠాగూర్ స్ఫూర్తి గొప్పది

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విశ్వకవి, నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ దేశానికి అందించిన స్ఫూర్తి ఎంతో గొప్పదని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని గాంధీ మందిరం, స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో ఠాగూర్ 163వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విగ్రహదాతలు ఠాగూర్ పాఠశాల వ్యవస్థాపకులు శాలిహుండం రవికుమార్, శ్రీదేవి దంపతులతో పాటు కమిటీ ప్రతినిధులు సురంగి మోహనరావు, జామి భీమశంకర్, నటుకుల మోహన్ బృందం ఠాగూర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా దేశ ప్రజలను చైతన్యపర్చడంలో ఠాగూర్ కీలకపాత్ర పోషించారన్నారు. సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన తొలివ్యక్తిగా కీర్తిగాంచారన్నారు. భారతదేశ జాతీయ గీతం జనగణమన రచించి దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు రవీంద్రనాథ్ ఠాగూర్ అని పేర్కొన్నారు. భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనం తీర్చిదిద్దారన్నారు. అనంతరం జాతీయ గీతం జనగణమన ఆలపించారు. గాంధీమందిర కమిటీ ప్రతినిధులు మెట్ట అనంతం భట్లు, రవికుమార్, గుత్తు చిన్నారావు, సత్తిబాబు తదితరులున్నారు.

కట్టుదిట్టమైన భద్రత కల్పించాలి

ప్రజాశక్తి- పొందూరు

ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతగా జరిగేలా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలంటూ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ లోలుగు వెంకట్ ఎన్నికల అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించి ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఆయన లేఖ రాశారు. జిల్లా కలెక్టర్ ద్వారా రాసిన ఈ లేఖకు ఎన్నికల కమీషన్ స్పందించిందన్నారు. శ్రీకాకుళం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతను కల్పించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర ఎన్నికల కమీషన్‌కు, జిల్లా యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శిష్టకరణాలను ఆదుకుంటాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విద్యార్థులు ఉన్నతమైన స్థానంలో నిలిచి రాష్ట్రానికి, జిల్లాకు, కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద శ్రీ సత్యసాయి హైస్కూల్‌లో మంగళవారం జరిగిన శిష్టకరణ బంధు, మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పదవతరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను శిష్టకరణ సాధికార సంఘం ఆధ్వర్యాన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న టిడిపి ప్రభుత్వ హయాంలో శిష్టకరణాలను అన్నివిధాలా ఆదుకుంటామని, మన సమస్యలు నేరుగా మనమే పరిష్కరించుకొని, రానున్న రోజుల్లో శిష్టకరణ అభివృద్ధిలో భాగమవుతానన్నారు. శిష్టకరణ సాధికార సంఘం ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ సత్యసాయి హైస్కూల్ అధినేత మధుతో పాటు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


శిష్టకరణ ప్రతినిధులతో శంకర్


స్వర్ణ పతకాన్ని అందుకుంటున్న రాజశేఖర్

రాజశేఖర్‌కు స్వర్ణ పతకం

ప్రజాశక్తి- పొందూరు

శ్రీలంకలో ఈ నెల 3 నుంచి 7 వరకు జరిగిన అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పొందూరు పట్టణానికి చెందిన గంటా రాజశేఖర్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 74 కిలోల విభాగంలో తన ప్రతిభను కనపర్చి జూనియర్స్ బంగారు పతకాన్ని సాధించారు. రాజశేఖర్ బంగారు పతకం కైవసం చేసుకోవడంపై కోచ్ దేగల రాము, ఆయన కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ పూర్తి

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉద్యోగుల ఓట్ల ప్రక్రియ మంగళవారం నాలుగో రోజుతో పూర్తయింది. గత నాలుగు రోజులుగా ఈ పోలింగ్ కేంద్రంలో 2873 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ రూపంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఒకటవ రోజు 988 మంది, రెండవ రోజు 1397 మంది, మూడవరోజు 243 మంది, నాల్గవ రోజు 245 మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రశాంత ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్ఐ కె.వెంకటేష్ ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కొర్లకోట, బొబ్బిలిపేట గ్రామాల్లో కేంద్ర భద్రతా బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల వేళ అనవసర తగాదాలకు వెళ్లి ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామంలోని ప్రజలందరూ సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత రాజకీయ పార్టీల తరపున అనవసర వివాదాలకు దిగి కేసుల్లో ఇరుక్కుని తమ ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్ర భద్రతా బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


కొర్లకోటలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేష్

శ్రీరాములు జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

సిపిఎం సీనియర్ నాయకులు బమ్మిడి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శమని పార్వతీపురం మన్యం జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.తిరుపతిరావు, బొడ్డపాడు యువజన సంఘం నాయకులు తామాడ క్రాంతి, తాతారావు బొడ్డ దృశ్యంత్ అన్నారు. మండలంలోని నగరంపల్లిలో శ్రీరాములు కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ముందుగా శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరాములు జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకన్నారు. గిరిజనలను సమీకరించి సమస్యలపై అనేక ఆందోళనలు, పోరాటాలు నిర్వహించి ఆదిభట్ల కైలాసం, వెంపటాపు సత్యంలతో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. తన 90 ఏళ్ల జీవితంలో సుమారు 72 ఏళ్లు కమ్యూనిస్టుగా ఉండడం, విలువలు కలిగిన కమ్యూనిస్టుగా కొనసాగడం శ్రీరాములకే సాధ్యమైందని ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమం లో తామాడ త్రిలోషన, ధర్మారావు, లలితమ్మ పాల్గొన్నారు.


చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు